بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 14.7.2017 (TELUGU)**

**ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చే సంతానము కలగాలని సంతానము కొరకు దుఆ, కోరక కలుగవలెను**

**వాఖిఫీనె నౌ వారి తల్లిదండ్రులు తమ పిల్లల సంస్కరణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపవలెను, వారు పెరిగి ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చే వారిగా కావలెనని వారి కొరకు దుఆ కూడ చేయవలెను, వఖ్ఫె నౌ బిరుదు తగిలించుకొని మేము మా పని చేయుచున్నామని అనకూడదు జమాఅత్‌నకు అవసరమున్నదా లేదా అని మొదట జమాఅత్‌తో అడగవలెను. స్వంత పని చేయుటకు జమాఅత్ అనుమతించినచో చేయవలెను, లేనిచో తమ ప్రతిజ్ఞనను నిష్కపటముగా పూర్తి చేయుచు తమను తాము అంకితం చేయవలెను**

*హజ్రత్ అమీరుల్ మునినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 14.7.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

మాకు సంతానము కలుగబోవుచున్నది ఇందుకు దుఆ చేయగలరని లేదా ఈ సంతానము కొరకు దుఆ చేయగలరని చాలా మంది స్త్రీలు పురుషులు వ్రాయుచు యుంటారు. మాకు పిల్లలున్నారు, బాల్యము నుండి యవ్వనము వైపు ముందడుగు వేయుచున్నారు, వారి సంస్కరణ పట్ల చింత కలుగుతుంది. మా పిల్లల సంస్కరణ చేయుటకు, మా పిల్లలు సన్మార్గముపై నడవాలని, పుణ్యములపై స్థిరంగా యుండాలని వారి కొరకు దుఆ చేయగలరు. వాస్తవమేమనగా పిల్లల పుట్టక ముందు నుండి బాలుడు వివిధ దశలను దాటునంత వరకు సంస్కరణ కొరకు పవిత్ర ఖుర్ఆన్‌లో వివిధ చోట్ల దుఆలు నేర్పించి, సంస్కరణ పద్ధతి కూడ తెలిపి, తల్లిదండ్రులకు వారి బాధ్యతల గురించి సూచించి ముస్లిములమైన మనపై అల్లాహ్ తఆలా ఉపకారము చేశాడు. మనము దుఆ చేయువారైనచో, ఈ పద్ధతి ప్రకారము మన జీవితము గుడుపుచున్నవారైనచో, తమ సంతాన సంస్కరణ వైపు శ్రద్ధ చూపినవారైనచో ఒక పుణ్య సంతానమును ముందుకు పంపువారమగుదుము. పిల్లల సంస్కరణ ఏదో సులభమైన విషయము కాదనుకోండి. నేడు అడుగడుగున షైతాన్ సృష్టించిన ఆసక్తులు వివిధ రకాలలో ప్రతి రోజు మనముందుకు వచ్చుచున్నందున ఇది చాలా కష్టమైన పని. కాని అల్లాహ్ తఆలా దుఆలు, పద్ధతులు చెప్పినందున మనము కోరినచో స్వయముగా తమ పిల్లలను షైతాన్ దాడుల నుండి రక్షించుకోగలము. కాని ఇందుకు వరుసగా దుఆలు, అల్లాహ్ తఆలా సహాయము, శ్రమ, ప్రయత్నము అవసరము.

ఏ విప్లవమును సృష్టించుటకు అల్లాహ్ తఆలా తరపున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంపబడినారో దానిలో భాగస్వాములగుటకు తమ సర్వ శక్తి సామర్థ్యములను వినియోగించవలెను, తమ సంతానములో కూడ అదే స్ఫూర్తిని నింపవలెను, మన ఉద్దేశముల కొరకు దుఆలు కూడ చేయవలెను. వారిని తీర్చిదిద్దవలెను కూడ. సమాజములో గల ఈ మలినములన్నిటిని లెక్క చేయకుండా మనము షైతాన్‌ను విజయవంతము కానివ్వకూడదు. ఇన్ షా అల్లాహ్. ప్రపంచములో అల్లాహ్ తఆలా ప్రభుత్వమును ఏర్పాటు చేయుటకు ప్రయత్నించవలెను.

పుణ్య సంతానము కొరకు అల్లాహ్ తఆలా మనకు పవిత్ర ఖుర్‌ఆన్‌లో దుఆలు బోధించాడు. ఒక చోట హ్రజత్ జకరియ్యా అలైహిస్సలాం ద్వారా దుఆ నేర్పించెను. ఆ దుఆ ఇట్లు గలదు.

رَبِّ هَبْ لِي مِن لَّدُنكَ ذُرِّيَّةً طَيِّبَةً ۖ إِنَّكَ سَمِيعُ الدُّعَاءِ (ఆలె ఇమ్రాన్:39)

అనగా ఓ నా పోషకుడా! నాకు పవిత్రమైన సంతానము ప్రసాదించుము. నిశ్చయముగా నీవు ప్రార్థనలను అంగీకరించువాడవు. నేను దుఆలను వింటానని అల్లాహ్ తఆలా స్వయముగా చెప్పెను. నీవు దుఆలను వినువాడవు కనుక మా దుఆలను ఆమోదించి, మాకు పవిత్ర సంతానము కలిగించుమని మీరు కూడ వేడుకోగలరు. దుఆ కోరిక కలిగినచో, పవిత్ర సంతాన కోరిక కలిగినచో ఇందుకు కూడ దుఆ చేయవలెను. కాని దీనికి తోడు తల్లిదండ్రులు కూడ ఈ పవిత్ర ఆలోచనలు, సత్కార్యములు కలిగి యుండవలెను. సందేశహరుల సత్కార్యములు, లక్షణములను అవలంభించవలసిన అవసరమున్నది. కొన్ని సార్లు తల్లులు కూడ ధార్మిక విషయముల వైపు సూచించుచుంటారు. ఆరాధించువారై యుంటారు. కాని పురుషులు ఇలా యుండరు. కాని కొన్ని చోట్ల పురుషులు మంచిగానే యున్నా, స్త్రీలు తమ బాధ్యతలను నిర్వర్తించరు. కనుక స్త్రీ, పురుషులిద్దరు సత్కార్యములను పాటించేవారై యుండవలెను.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో హ్రజత్ జకరియా పేరున మరో దుఆ ప్రస్తావన అన్బియా సూక్తిలో ఇట్లు గలదు. رَبِّ لَا تَذَرْنِي فَرْدًا وَأَنتَ خَيْرُ الْوَارِثِينَ అనగా ఓ మా పోషకుడా! నన్ను ఒంటరిగా వీడకుము, సర్వ వారసులలో నీవు ఉత్తముడవు. ఈ దుఆలో కూడ ఉత్తమ వారసుడవు అని అల్లాహ్ తఆలాను అన్నప్పుడు వారసులు కావాలని, ప్రపాంచిక విషయములలో వారసులు కావాలని మాత్రమే సంతానమును కోరకూడదు. ధర్మమునకు ప్రాపంచికమముపై ప్రాధాన్యతనిచ్చే వారసులు అల్లాహ్ తఆలా తరపున కలుగవలెను. తాము స్వయముగా ధర్మమునకు ప్రాపంచికమముపై ప్రాధాన్యతనిచ్చే వారే ఇలాంటి దుఆ చేయగలుగుతారు. ప్రాపంచికములో నిమగ్నమైన వ్యక్తి సత్యవారసులను ఎలా అడగగలడు. భర్త ఆశ మేరకు ఒక స్త్రీ సంతానమును ఆశించినచో కొన్ని సార్లు వారు ఆపదకు కారకులగుదురు. సంతాన కోరిక మంచి కోరకే. కాని పుణ్య వారసులు పుట్టాలని దుఆ చేయవలెను. ఈ విషయమును తెలుపుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. వారసులను చేయుటకు మాత్రమే సంతానమును ఆశించకూడదు. పుణ్య, సత్య, ధార్మిక సేవకులగు వారసులను చేయుటకు ఆశించుము. లేనిచో సంతానము కూడ ఆపదకు కారణము కావచ్చును. ఒక సందర్భమున వారిట్లనిరి.

సంతాన ఆపద కూడ చాలా పెద్ద ఆపద అగును. పుణ్య సంతానము కలిగినచో మరో విషయము పట్ల చింతించవలసిన అవసరం లేదు. وهو يتولى الصالحين అనగా అల్లాహ్ తఆలా స్వయముగా సత్యవంతులకు పోషకుడు, రక్షకుడగును. దురదుష్టుడైనచో మానవుడు లక్షల రూ॥లు అతని కొరకు వదిలి వెళ్లినా పాపములలో నాశనము చేసి బిచ్చగాడిగా మారును. అనంతరం ఆయా ఇబ్బందులు, కష్టములలో పడును. తన అభిప్రాయమును అల్లాహ్ తఆలా అభిప్రాయము, ఇష్టముతో కలుపుకొన్న వ్యక్తి సంతానము తరపున సంతృప్తి చెందును. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుటయే అల్లాహ్ తఆలా అభిప్రాయము, ఇష్టము.

సంతానము గురించి ఉపదేశించుచు మరో చోట ఇట్లనిరి. తాము స్వయముగా పుణ్యులుగా మారుము. తమ సంతానము కొరకు పుణ్యము, నిష్టాపరత మంచి ఆదర్శముగా మారుము. అతన్ని ధర్మబద్ధుడు, ధార్మికునిగా చేయుటకు ప్రయత్నము, దుఆ చేయుము. వారి కొరకు ధనము సమకూర్చుటకు మీరెంత ప్రయత్నిస్తారో ఈ విషయములో కూడ అంతే ప్రయత్నించుము. ఇంకను వారిట్లనిరి. ప్రజలకు సంతాన కోరిక కలుగును. కాని కొన్ని

సార్లు తమ ఆస్తి పాస్తులకు వారసులు కావలెనని ధనవంతులు కోరుకుంటారు. కాని చని పోయిన తరువాత బంధువుల తీసుకున్నారో లేదా సంతానము తీసుకున్నారో ఎవరికి తెలుసు. అందరు ఇతరులైతారు. ధర్మ సేవకులు కావలెనని సంతానము కోరుకోవలెను.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో మనకు మరో దుఆ నేర్పించెను. وهويتولى الصالحين నా కొరకు నా సంతానమును కూడ సంస్కరించుము. నిశ్చయముగా నేను నీ వైపే తిరిగివచ్చెదను. నిస్సందేహముగా నేను విధేయులలోని వాడను. ఇక్కడ సంతాన సంస్కరణ దుఆ గలదు. కాని వెంటనే నిశ్చయముగా నేను నీ వైపే తిరిగివచ్చెదను. నిస్సందేహముగా నేను విధేయులలోని వాడననే అంగీకారము కూడ గలదు. సంతానము కొరకు దుఆ చేసినప్పుడు అల్లాహ్ తఆలా ఆదేశములను ఆచరించుటకు, అల్లాహ్ తఆలా సంపూర్ణ విధేయత అనివార్యము. అప్పుడే దుఆ ఆమోదించబడును.

తల్లిదండ్రులిరువురికి బాధ్యత గలదు. అల్లాహ్ తఆలా అందించిన ఈ బోధనకు విరుద్ధముగా ఆచరణ యున్నచో సంస్కరణ దుఆలో సదుద్దేశము లేదు. ఇటువంటి ఆచరణ లేనిచో మేము మా పిల్లల కొరకు దుఆ చేశాము అయినను మా సంతానము సన్మార్గములో లేదు, మమ్ములను ఆపదలో పడవేసెనే ఫిర్యాదు కూడ చెల్లదు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక గొప్ప దుఆ బోధించెను.

وَاَصۡلِحۡ لِیۡ فِیۡ ذُرِّیَّتِیۡ اِنِّیۡ تُبۡتُ اِلَیۡکَ وَاِنِّیۡ مِنَ الۡمُسۡلِمِیۡنَ

అనగా ఓ మా ప్రభువు! మాకు మా జీవిత సహచరుణుల నుండి, మా సంతానము నుండి మా కళ్లకు చల్లదనమును ప్రసాదించము. మాకు నిష్టాపరులకు మార్గదర్శకులుగా (ఇమామ్) చేయుము. సంతానము గురించి, తమ భర్తల కొరకు స్త్రీలు, భార్యల కొరకు పురుషులు కూడ దుఆ చేయవలెను. స్త్రీ, పురుషులు సత్య సంతానమును కోరినప్పుడు దుఆ చేయుచుండవలెను, అనంతరం పుట్టిన తరువాత కూడ వారి పని అంతము కాదు. తల్లి కూడ, తండ్రి కూడ, భర్త కూడ తమ తమ పరిధిలో పర్యవేక్షకులు, సన్మార్గులు. తాము స్వయముగా నిష్టాపరతను పాటించుచు, పిల్లల కొరకు దుఆ చేయుచు, తమ కర్మలను కూడ చక్కదిద్దుకొందురు.

మరో చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ప్రజలు సంతానమును కోరుకుంటారు. కాని ధార్మిక సేవకులు కావాలని కాక ప్రపంచములో వారి కొరకు వారసులు కావాలని కోరుతారు. కాని సంస్కరణ పట్ల చింతించరు. వారి విశ్వాసాలను సరిదద్దుటకు, ధర్మము నేర్పుటను కూడ అనివార్యమని భావించరు. సమయము లభించలేదని కాదు. ప్రాపంచిక విద్యాభ్యాసములో నిమగ్నమైయున్నారు, ప్రాపంచిక కార్యములలో నిమగ్నమైయున్నారు అందుకే తాము సవ్యముగా శ్రద్ధ చూపలేదు, పిల్లలకు ధర్మము నేర్పించుటకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. విశ్వాసాలను నేర్పుట, ధర్మము నేర్పుట ఎంతో అవసరము. అలవాట్లను కూడ సరిదిద్దలేము. వారిట్లనిరి. సమీప సంబంధములను లెక్క చేయనివారి విశ్వాసము సరిగ్గా యుండలేదు. దీనినే ఏయలేనిచో అతనితో మరేమి ఆశించగలము. సంతాన కోరికు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ప్రస్తావించెను. رَبَّنَا هَبۡ لَنَا مِنۡ اَزۡوَاجِنَا وَذُرِّیّٰتِنَا قُرَّۃَ اَعۡیُنٍ وَّاجۡعَلۡنَا لِلۡمُتَّقِیۡنَ اِمَامًا అనగా అల్లాహ్ మాకు మా భార్యల ద్వారా, పిల్లల ద్వారా మనశ్శాంచి ప్రసాదించుము. వారు పాపరహిత, నేరరహిత జీవితము గడిపినప్పుడే ఇది సాధ్యమగును. దయామయుని దాసులుగా జీవితము గడపువారు కావలెను, ప్రతి వస్తువుపై అల్లాహ్ తఆలాకు ప్రాధాన్యతినవ్వవలెను. ముందట స్పష్టముగా చెప్పెను. وَّاجۡعَلۡنَا لِلۡمُتَّقِیۡنَ اِمَامًا అనగా సుణ్య,నిష్టాపరులైన సంతానము కలిగినప్పుడు ఇతడు వారికి ఇమామ

కాగలదు. దీనిలో నిష్టాపరుడగుటకు కూడ దుఆ గలదు. అనగా తనను తాను నిష్టాపరుడగుటకు దుఆ గలదు. మనము నిష్టారులగుటకు, సంతానము కుడ నిష్టాపరులగుటకు దుఆ గలదు. ధర్మ సేవకులు కావలెనని మాత్రమే సంతానమును ఆశించవలెను. తమ పిల్లలకు ధర్మము వైపు శ్రద్ధ కలుగుటకు వాఖిఫీనె నౌ తల్లిదండ్రులు చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది.

ఈ ప్రాథమిక సూత్రము వైపు పదే పదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించారు. తల్లిదండ్రుల తమ ఆచరణ పిల్లల సంస్కరణ పట్ల ఎంతో కీలక పాత్ర పోషించును. మనలోని ప్రతి ఒక్కరు తమ సంతానము కొరకు ఆదర్శముగా నిలువవలెను. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు ప్రతిజ్ఞను పూర్తి చేయువారమగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఇతలరు వైపు చూచే అలవాటు కొందరికుండును కనుక ఇతరులు ఎలా యున్నారని ఇతరుల వైపు చూచే బదులు తమ సంస్కరణ పట్ల శ్రద్ధ చూపవలెను. అప్పుడే మనము పుణ్య సంతానము ముందుకు నడిపించగలము. నిస్టాపరతపై నడుచువారగుదుము గాక! తమ సంతానము కొరకు శాశ్వతముగా దుఆలు చేయువారగుదుము గాక! అల్లాహ్ తఆలా మన సంతానమును సదా మన కొరకు మనశ్శాంతిగా మర్చును గాక! అనంతరం ఈ పరంపంర మున్ముంఉదుకు కొనసగాకు గాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................